
# ఈ వారం కథ




★★★

ఆమె నిర్లిప్తంగా మళ్ళీ కిటికీ లోంచి చూసింది. వాళ్ళు విరుచుకుని నవ్వుతూ సోయగాలు పోతున్న పసుపు వన్నె పూలు.. అవి ఇండియా నేల మీదే ఎక్కడా ఇంకెక్కడా లేవట.

★★★



మేడమీద గదిలోంచి బజర్‌మోత ఒకసారి మోగింది. అంటే పనికుర్రాడు యాదగిరివంతు.

ట్రేలో సర్దివుంచిన డికాషనూ పాలూ అందుకుని వాడెళ్ళిపోయాడు. రెండుసార్లు మోగితే తప్ప తను వెళ్లాల్సిన అవసరం లేదు.

వాసవదత్త నిర్లిప్తంగా మళ్లీ కిటికీలోంచి కిందకి చూసింది. వాళ్లు విరుచుకుని నవ్వుతూ సోయగాలు పోతున్న పసుపు వన్నెపూలు... అవి ఇండియా నేలమీదే ఇంకెక్కడా లేవట. ఎంత శ్రద్ధగా ఆ చిన్నికొమ్మని మట్టితో సహా ప్యాక్‌చేసి కస్టమ్స్ డ్యూటీ చెల్లించి మరీ సింగపూర్‌నుంచి తెచ్చిపెడతాడో చెప్పాడు కేశవ పెళ్ళయిన కొత్తలో. ఓసారి శ్రద్ధగా వింది తను. మాటనే కాదు గొంతునికూడా.



# బ్రేక్ ది ఐస్

**కొండేపూడి నిర్మల**

★★★

జున్ను ముక్కని కోస్తున్నట్టని పించే ఒక మెత్తటి గరగర. ఆ గొంతంటే తనకిష్టం. క్వయిట్ మాస్క్యులిన్. కానీ ఎప్పుడో తప్పమాట్లాడ్డు. ఏముంటుంది మాట్లాడ్డానికి చాటర్ బాక్స్‌లాగా అన్నాడొకసారి.

★★★

జున్నుముక్కని కోస్తున్నట్టనిపించే ఒక మెత్తటి గరగర. ఆ గొంతంటే తన కిష్టం. క్వయిట్ మాస్క్యులిన్. కానీ ఎప్పుడో తప్ప మాట్లాడ్డు. ఏముంటుంది మట్లాడ్డానికి. చాట ర్‌బాక్స్‌లాగా.. అన్నాడొకసారి.

నోట్లో వున్న మాట కాస్తా గొంతు లోకి జారిపడి పోయినట్లనిపించింది తనకి.

అసలే పోలీసాఫీసరు. అందు లోను ఆర్టిస్టు.

"ఏం వైరుధ్యమండీ" గెట్‌టు గెద ర్స్‌లోను గార్డెన్ పార్టీల్లోను తరుచూ వింటున్న ఆ ప్రశంస సబార్డినేట్ నోటివెంట వచ్చిందో సుపీరియర్ నోటివెంట వచ్చిందో తలెత్తకుండానే పసికట్టెయ్యడం వచ్చింది వానవదత్త.

ఇటు పెత్తనాన్ని అటు మూడ్స్‌ని రెండిట్నీ భరించాలి. ఇల్లాలికయినా పనివాళ్లకయినా అన్నీ సంకేతాలే.

"డోంట్ వేస్ట్ యువర్ ఎనర్జీ ఐసే"

పైనున్న గదిలోంచి ఒకసారి బజర్ మోగితే కాఫీకాని భోజనంగాని ఆ టైమునిబట్టి యాదగిరితో పంపిం చాలి.

రెండుసార్లు మోగితే ఏదోముఖ్య విషయం వినడానికి తనే బయల్దేరి వెళ్లాలి.

మూడుసార్లు మోగితే ఇంముక మోహం

నాలుగు సార్లయితే తక్షణ దేహో పసరం.

కేశవ్ కెప్పుడూ గన్‌షాట్‌గా పన్లు జరిగిపోవాలి.

కిటికీ వదిలి మధ్యగదిలో కొచ్చింది. నాలుగో గోడకి బదులు నుంచున్న కొండరాయి వెక్కిరించి నట్టుయింది.

"ఇదేమి కొంపోబాబో ఈ రాయి గాని దొర్లుకుంటూ వస్తే దానికింద పచ్చడయిపోమా? " తల్చుకున్నప్ప





డల్గా భయంతో బెంబేలెత్తిపోయే సందేహం. అప్రయత్నంగా చెంప తడుముకుంది. ఆ మాట అన్నందుకే ఓసారి చాచి లెంపకాయ కొట్టాడు కేశవ. అది అతని మేధా శక్తిని సవాలుచేసే సందేహంట. ఆంధ్రరాష్ట్రంలోనే మొదటిదైన ఈ రాక్‌హౌస్‌ను డిజైన్ చేసి కట్టడానికి డజను మంది ఇంజనీర్లు తలలు బద్దలు కొట్టుకున్నార్ట. దీన్ని గురించి చిన్న కామెంట్ చేసినా అతను భరించలేడు. అప్పట్నుంచి తను అర్ధంవర్ధంలేకుండా అజ్ఞానంగా అన్ని విషయాలూ మాట్లాడ్డం మానేసింది. మాటలైనా నవ్వులైనా ఏడుపులైనా అన్నీ తనలోతానే. ధ్వనులన్నీ అదిగో ఆ కొండరాయికేసి తలబాదుకుని నేలజారి పోతాయన్నమాట.

ట్రే తీసుకుని కిందికొచ్చాడు. యాదగిరి. "అమ్మగారు యివాళ లంచ్‌లోకి చేపలు వండమన్నారు సార్." మార్కెట్‌నుంచి వచ్చిన భీంసింగు వినయంగా అన్నాడు. భీంసింగు తనకంటే చాలా పొడుగు. తలెత్తి మరీ చూడాలి. అతనికైతే ఓ మాదిరి కిందకిచూస్తే మొదట తన మొహమే కనిపిస్తుంది. కానీ భూమిలోకో పాదాలు మోపిన గచ్చులోకో కళ్ళు దించుకుని చూస్తాడు. భూతంలాంటి అతని పర్సనాలిటీ తనముందు సీసాలోకి కుదించుకుపోయినట్టుగా అనిపించి నవ్వొస్తూ వుంటుంది.

కానీ నవ్వకూడదు. వాడు పర పురుషుడు. పైగా పనివాడు. తను మహా పతివ్రత. పై అధికారి ఇల్లాలు.

"నౌకరు వెధవల ముందు డిగ్నిఫైడ్‌గా వుండడం నేర్చుకో" నవ్వు తుళ్లి పడకుండా మొహాన్ని ఇనప చట్రంలా ముడుచుకుంది.

మళ్లీ బజర్ మోగిందేమిటి?

ఈసారి మూడు బెల్స్. అంతే తనే వెళ్ళాలి జరూరుగా.

ఏం మూడిందిరా దేవుడా అనుకుంటూ వంట ఆమెని పిలిచి భోజనంలోకి ఏం వండాలో పురమాయించి గబగబా మెట్లెక్కి పైకెళ్ళింది.

చేస్తున్న పెయింటింగ్ ఆపేసి గుమ్మంవైపే చూస్తున్న కేశవ దగ్గరకు రమ్మన్నట్టు చూశాడు.

అపనమ్మకంగావుంది. అయినా ఇప్పుడేమిటి? ఇంకా స్నానమైనా కాలేదు. అనుకూంటూ సందిగ్ధంలో నుంచుండిపోయింది.

రావాలి చప్పున కళ్ళతోనే పిలిచాడు.

ముళ్ళమీద నడుచుకుంటూ వచ్చింది.

సరాసరి కుచ్చెళ్లమీద చెయ్యివేసి వాటిని కిందికి జరిపాడు. ఇబ్బంది పడి విదిలించుకోబోయింది.

"ఏం లేదు ఒక్కసారి చిన్నవివరంకోసం..."

అంటూ అటు తిరిగి పెయింటింగ్‌లో వున్న ఆడబొమ్మకి బొడ్డు పక్కనున్న పుట్టుమచ్చని కుడినుంచి ఎడమకు సరిదిద్దాడు.

విషయం అర్ధమై పోయిన వాసవదత్తకు గుండెలోతుల్లోంచి నిట్టూర్పు తన్నుకుంటూ వచ్చింది.

"వెళ్లొచ్చుకదా యింక" గొంతులో జీర బైటపడకుండా అన్నాననుకుంది.

పెయింటింగ్‌లో లీనమై పోయిన కేశవ మాట్లాడలేదు. అంటే వెళ్లిపొమ్మనే అర్ధం.

వాసవదత్త తిరస్కారంగా ఆ

★★★

ఆంధ్రరాష్ట్రంలోనే మొదటిదైన ఈ రాక్ హౌస్‌ను డిజైను చేసినకట్టడానికి డజనుమంది ఇంజనీర్లు తలలు బద్దలు కొటుకున్నార్ట. దీన్ని గురించి చిన్న కామెంట్ చేసినా సహించలేడతను.

★★★



## మధు'వాలకబోసే

అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ భారతీయ సినిమాలో మధుబాలే అందగత్తె అన్నది ఏకగ్రీవాభిప్రాయం. అయితే హీరో సునీల్‌శెట్టి మరో అడుగు ముందుకేసి ఇలా అన్నాడు. మధుబాల అందం కవుల వర్ణనకు అందనిది. ఇప్పుడామె ఆత్మ కనుక వుంటే ఆ ఆత్మకు హీరోగా నటిస్తాను.

### పాఠకులకు వినతి

1-5-98 సంచికలో ప్రచురించిన బారసాల కథ రచయిత్రి పేరు ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మిగా గుర్తించగలరు.

బమ్మవంక చూసింది. మెడ భుజాలు జారి నడుపు పూర్తయిన ఆ బొమ్మ తలింకా మొలవలేదు. అవయవాన్ని బట్టి అది ఆడబొమ్మే నని అర్థం అవుతుంది తల వుండా ల్సిన చోట ఔట్‌లైన్‌గా గుండ్రటి వలయం వెక్కిరిస్తున్నట్టుగా కనిపించింది. ఒక కోణంలోంచి చూస్తే అది తన బెడ్రూంలోని కొండరాయి లాగా కూడావుంది. వాసవదత్త అస్థిమితంగా కదిలి కిందికెళ్ళిపోయింది.

సింకు దగ్గర చేపల్ని బండకేసి అరగదీస్తున్నాడు భీంసింగు. కళ్లు తేలేసి నోటి దగ్గర రక్తపు చారలతో మత్యు నిశ్శబ్దంతో 'డిగ్నిఫైడ్'గా చచ్చిపోయి వున్నాయి చేపలు.

మంచంమీద కూలబడి టి.వి ఆన్ చేసింది. వార్తలు కాబోయి వస్తున్నాయి.

ఏళ్ళ తరబడి వాయిదా పడిన బకాయిలు చెల్లించాలని, న్యాయబద్ధమైన తమ కోర్కెలు కొన్నిటినైనా పరిశీలనలోకి తీసుకోవాలని ఏదో కంపెనీ వాళ్లు చేస్తున్న ఆందోళన.

ఆడా... మగా... చిన్న... పెద్దా అంతా రోడ్లమీద బైఠాయించారు.



ట్రాఫిక్ ఆగిపోయింది. చుట్టుపక్కల వాహనందార్ల మొహాల్లో విసుగు. అసహనం... ఎవ్వడైనా అంతే కాలం సజావుగా తమకు అనుకూలంగా జరుగుతున్నప్పడే పరిపాలన సాధ్యమవుతుంది. హక్కుల్ని ఎంతకాలరాచినా కిమ్మనకుండా వుంటేనే పరిస్థితి ప్రశాంతంగా వుంటుంది. మనుషులు అన్యోన్యంగా వున్నట్టు కనిపిస్తారు. నన్నుచూడు, నా మాటవిను, నా పరిస్థితి అర్థం చేసుకో అని అడగడం అరాచకంగానే కనిపిస్తుంది. లాఠీలు, బాష్పవాయు ప్రయోగాలు అవసరమై పోతాయి.

మనుషుల్ని నంజుకు తినడానికి మౌనంచాలు...

దొర్లుకొస్తున్న కొండరాయిలాంటి మౌనం...

కాన్వాస్‌మీద తలకాయ మొలవని మొండెంలాంటి మౌనం...

కళ్లు తెరుచుకుని డిగ్నిఫైడ్‌గా చచ్చిపోయిన చేపల్లాంటి మౌనం...

వాసవదత్త టి.వి కట్టేసింది.

'అమ్మగారూ' అంటూ ఏదో చెప్పడానికి వస్తున్న యాదగిరి మాట వినిపించుకోలేదు. నిద్రలోంచి లేచినట్టు మెల్లిగా మెట్లెక్కి మేడమీది కెళ్లింది. పడక్కుర్చీలో పడుకుని కళ్లుమూసుకునే ఏదో ఆలోచిస్తున్నాడు కేశవ.

ఎడమ చేత్తివైపు టేబుల్‌మీద బజర్ చేతిలోకి తీసుకుని కిటికీ కేసి గురిచూసి కొట్టింది. జలజలా రాలిపడ్డాయి గాజు పెంకులు.

కాదు నిశ్శబ్దం ముక్కలు.

ఉలిక్కిపడి లేచాడు కేశవ.

వాసవదత్త కిప్పుడు సంతృప్తిగా వుంది. ●

★★★

ఎడమ చేతి వైపు టేబుల్ మీద బజర్ చేతిలోకి తీసుకుని కిటికీ కేసి గురిచూసి కొట్టింది. జలజలా రాలిపడ్డాయి గాజు పెంకులు

★★★



### అలక

తారలకు ఏ క్షణాన మూడ్ మారుతుందో వారికే తెలియదు. బాలీవుడ్‌లో ఓ ఛోటామోటా నిర్మాత సన్నీ డియోల్, రేఖ లాంటి పెద్ద తారలతో ఒక సినిమాను అనౌన్స్ చేశాడు. సినిమా ముహూర్తపు షాట్ తీసేందుకు భారీగా సన్నాహాలు చేశాడు. సన్నీ, రేఖ ఇద్దరూ ఆ షాట్‌లో వున్నారు. జర్నలిస్టులు కూడా ముహూర్తానికి హాజరయ్యారు. రావలసిన వాళ్లందరూ వచ్చినా సన్నీ మాత్రం రాలేదు. ఇంతకీ ఏమైందీ నిర్మాత ఆరా తీస్తే కొంతమంది జర్నలిస్టులంటే సన్నీకి పడదని, వాళ్ళని పంపించేస్తే గాని, అతను సెట్ మీదకు రాడని సమాచారం వచ్చింది. చివరకు తేలిన విషయం ఏమిటంటే సన్నీకి నిర్మాత ఇస్తానన్న 50 లక్షలు టైముకు ఇవ్వలేకపోయాడట.


## రూ. 2,50,000/-లు విలువగల బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి:
హీరోహోండా మోటార్ సైకిల్ (లేదా)
చేతక్ స్కూటర్ (లేదా)
కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 7 | 12 | 5 |
| 6 | 8 | 10 |
| 11 | 4 | 9 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్ట్‌వాచ్.

పై ఉదాహరణలో వలె 9 గడులను ఇన్‌లాండ్/ఎన్వెలప్‌పై గీయండి. 6 నుండి 14 వరకు గల అంకెలను వాడుతూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 30 రావాలి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే వాడాలి. ఆర్డినరీ మెయిల్ ద్వారా మీ ఎంట్రీలను ఇన్‌లాండ్ / ఎన్వెలప్‌పై వ్రాసి 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ రిస్ట్ వాచ్ గోల్డెన్‌చైన్ బహూకరించబడును.

MUSIC BANCK (AJSV)
POST BOX No: 9324, DELHI-110 031